క్లుప్తంగా

ముమ్మర ప్రచారం



రావిర్యాలలో ప్రచారం చేస్తున్న నాయకులు

తుక్కుగూడ: కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం అభ్యర్థి కేఎల్లార్‌కు మద్దతుగా ఆ పార్టీ నాయకులు మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ఆదివారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి చేయి గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



బోనాలతో ప్రదక్షిణలు చేస్తున్న మహిళలు

కొందుర్గు: మండలంలోని ముట్పూర్ గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం తృతీయ సంవత్సర వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి అశోక్ శర్మ ఆధ్వర్యంలో హోమం, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి నాభిశిలకు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

జేపీ నడ్డాకు స్వాగతం



జేపీ నడ్డాకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రవి

శంకర్‌పల్లి: రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన బహిరంగ సభకు విచ్చేసిన నడ్డాను బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి తొండ రవి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఎన్నికల్లో ప్రతి నాయకుడు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

అయ్యప్ప భక్తులకు అన్నదానం

షాద్‌నగర్: పట్టణంలోని శివమారుతీ గీతా అయ్యప్ప మందిరంలో ఆదివారం అయ్యప్ప భక్త సమాజం వారి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు చంద్రశేఖర్, బసప్ప, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, రాఘవేందర్, సందీశ్వర్, లక్ష్మీనారాయణ, వెంకటేష్‌గౌడ్, కోటిలింగం, వెంకటేష్ యాదవ్, రాజగోపాల్, ఆర్‌ఎస్ రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఖాయం



కందుకూరు: కేఎల్లార్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన నాయకులు



మహేశ్వరం: కేఎల్లార్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నేతలు

- కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి
- ఇతర పార్టీలను చిత్తుగా ఓడిస్తాం
- హస్తంలోకి పలువురి చేరికలు

మహేశ్వరం: మహేశ్వరంలో కాంగ్రెస్ గెలుపును ఎవరూ ఆపలేరని మహేశ్వరం ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని మెహబ్బత్‌నగర్ గ్రామానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు స్థానిక సీనియర్ నాయకుడు శివయాదవ్ ఆధ్వర్యంలో కేఎల్లార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో గెలుపొంది మంత్రి పదవి కోసం కన్నతల్లి లాంటి పార్టీని మోసం చేసి బీఆర్‌ఎస్‌లో చేరిన సబితారెడ్డి, కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టే బీజేపీలను చిత్తుగా ఓడిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని నాయకులు మాత్రమే పార్టీని వీడారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి మహిళ ఖాతాల్లో మహాలక్ష్మి పథకం కింద రూ.2500 వేస్తుందన్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పింఛన్ రూ.4 వేలకు పెంచుతామన్నారు. మహేశ్వరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ముందుగా మెహబ్బత్‌నగర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు పాపానాయక్, రమేష్, శేఖర్, బుజ్జమ్మ, వినోద్ తదితరులు కాంగ్రెస్‌లో చేరారు.

కేఎల్లార్‌కు మద్దతుగా ప్రచారం...

మహేశ్వరం గడ్డపైన కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రం, అమీర్‌పేట్, కోళ్లపడకల్, నందుపల్లి గ్రామాల్లో కాంగ్రెస్‌కు మద్దతుగా హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేశ్వరంలో కాంగ్రెస్ అభ్యర్థి కేఎల్లార్ భారీ మెజార్టీతో గెలుపు ఖాయమన్నారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు యాదయ్య, కుమార్, ప్రవీణ్, చంద్రమోహన్, శ్రీకాంత్, రాజేందర్, పాండు, ప్రవీణ్, అనంద్, నర్సింహా, భిక్షపతి, జంగయ్య పలువురు పాల్గొన్నారు.

గెలుపు ఖాయం

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడలో కాంగ్రెస్ అభ్యర్థి కేఎల్లార్‌ను గెలిపించాలని నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్ చిగురింత నర్సింహారెడ్డి, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. చేయి గుర్తుకు ఓటు వేసి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహేశ్వరం గడ్డ మీద ఎగరబోయేది కాంగ్రెస్ జెండానే అని అన్నారు. కాంగ్రెస్ వస్తే ఆరు గ్యారంటీల అమలుతో పాటు పేదల ఆడబిడ్డల పెళ్లిలకు రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తామన్నారు. రైతులకు, కౌలు రైతులకు ఆర్థిక సాయంతో పాటు నిరుద్యోగులకు జాబ్ గ్యారంటి పథకం అమలు చేస్తామన్నారు.

అధికారంలోకి రాగానే గ్యారంటీలు అమలు

దిల్‌సుఖ్‌నగర్: కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని ఆ పార్టీ ఆర్‌కేపురం డివిజన్ సీనియర్ నాయకురాలు తమలపాకుల హర్షలత పేర్కొన్నారు. ఆదివారం మహేశ్వరం కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. సోనియా గాంధీ మాట ఇచ్చారంటే అమలు చేసి తీరుతారన్నారు. కర్ణాటకలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే చేశారన్నారు. కేఎల్లాఆర్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో శకుంతల, శిరీష చౌదరి, నిర్మలారెడ్డి, నీలిమ, ఉషారాణి, బాలమణి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

పార్టీలోకి చేరికలు

కందుకూరు: మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. యూత్ నాయకుడు సొడవు వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో దాసర్లపల్లి, నేదునూరు, చిప్పలపల్లి గ్రామాల నుంచి యువకులు కేఎల్లార్ కుమారుడు అనురూప్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, సిద్ధేశ్వర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నవీన్, సాయి, శ్రీను, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

సమష్టిగా కృషి

కందుకూరు: మహేశ్వరంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఎల్‌ఆర్ ధీమా వ్యక్తం చేశారు. దేప భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని గుమ్మడవెల్లికి చెందిన బీఆర్‌ఎస్ మండల రైతు బంధు అధ్యక్షుడు కృష్ణరాం భూపాల్‌రెడ్డితో పాటు లక్ష్మణ్, శ్రీనివాస్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ధన్‌రాజ్‌గౌడ్, కల్యాణ్‌యాదవ్, శ్రీకాంత్, వినోద్‌చారి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

హస్తంతోనే అభివృద్ధి : దేప భాస్కర్‌రెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ మహేశ్వరం సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆర్‌కేపురం డివిజన్ గ్రీన్‌హిల్స్ కాలనీ, శ్రీ కృష్ణనగర్ కాలనీలో కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్‌దేనని ధీమా వ్యక్తం చేశారు. నాయకులు ధనరాజ్ గౌడ్, రమేష్, భూపాల్‌రెడ్డి, నరసింహ, యాదయ్య, రాములు పాల్గొన్నారు.

మంత్రి చేసిన అభివృద్ధి శూన్యం

- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్‌గౌడ్



ప్రచారంలో భాగంగా రావిర్యాలలో వీరేందర్‌గౌడ్

తుక్కుగూడ: కేసీఆర్ పాలన అవినీతిలో కూరుకుపోయిందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్‌గౌడ్ ఆరోపించారు. మహేశ్వరం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్‌ను గెలిపించాలని ఆయన కోరారు. ఈ మేరకు ఆదివారం మున్సిపాలిటీలోని రావిర్యాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌లో గెలిచి, బీఆర్‌ఎస్‌లోకి వెళ్లినా సబితారెడ్డి చేసిన అభివృద్ధి ఏంటన్నారు. స్థానిక రైతుల భూముల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్‌లను ఇతర నియోజకవర్గాలకు చెందిన మైనార్టీలకు కేటాయించిన ఘనత మంత్రికే దక్కుతుందన్నారు. కేవలం ఓట్ల కోసమే కుల సంఘాలకు స్థలం పేరుతో మోసం చేస్తుందన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. కమలం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు లక్ష్మణ్, మున్సిపల్ చైర్మన్ మధుమోహన్, కౌన్సిలర్లు శివకుమార్, యాదగిరిరెడ్డి, మౌనిక, అనిత నాయకులు భాస్కర్‌గౌడ్, వెంకటాచారి, శ్రీనివాస్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థిని చూసి ఓటు వేయండి



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జైభారత్ సభ్యులు

- జైభారత్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రాజు

ఆమనగల్లు: నోటుకు ఓటును అమ్ముకుంటే ఐదేళ్ల భవిష్యత్తు అధోగతి అవుతుందని జైభారత్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రాజు అన్నారు. ఆమనగల్లు పట్టణంలో జైభారత్ ఆధ్వర్యంలో డబ్బుకు ఓటు అమ్ముకుంటే బతికున్నా శవంతో సమానం అంటూ ముద్రించిన పోస్టర్లను ఆదివారం స్థానిక నాయకులతో కలిసి రాజు ఆవిష్కరించారు. రాజు మాట్లాడుతూ.. ఎన్నికల్లో రాజకీయ నాయకులు చూపే డబ్బుకు ఆశపడితే మోసపోవడం ఖాయమని అన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా పోటీచేసే అభ్యర్థుల నైతిక ప్రవర్తన, అర్హత, సమర్థత, నిబద్ధతను చూసి ఓటు వేయాలని సూచించారు. మీ స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన ఉండి వాటిని పరిష్కరిస్తా అని హామీ ఇచ్చే నాయకుడినే ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జైభారత్ మండల శాఖ అధ్యక్షుడు జహంగీర్, స్థానిక నాయకులు రాజు, మహ్మద్‌పాషా పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికి కృషి



ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి సబితారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి

- విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి
- రాజస్థాని, క్షత్రియ సమాజ్ ఆత్మీయ సమ్మేళనం

మహేశ్వరం: స్థానికంగా నివాసం ఉంటున్న రాజస్థాని సమాజ్, మార్వాడీల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని మంత్రి సబితారెడ్డి హామీ ఇచ్చారు. మండలంలోని పోతర్ల బాబయ్య పంక్షన్ హాలులో రాజస్థాని, క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అన్ని కులాలు, మతాల వారిని గుర్తించి వారి సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అన్ని ప్రాంతాల ప్రజలకు మహేశ్వరం నిలయంగా మారిందని, అందరూ అన్నదమ్ముల వలే ఉంటూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఎన్నికల అనంతరం సమాజ్ భవన నిర్మాణానికి స్థలం కేటాయిస్తామన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె రాజస్థాని, క్షత్రియ సమాజ్ కులస్తులను కోరారు. ముందుగా మంత్రి సబితారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డిలను సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, రాజస్థాని, క్షత్రియ సమాజ్ కుల పెద్దలు పాల్గొన్నారు.

పథకాల ఘనత మాదే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

మంచాల: బీఆర్‌ఎస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఆరుట్లలో ఆదివారం నిర్వహించిన బహిరంగ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. అన్నివర్గాల ప్రజలకు అపన్నహస్తంగా బీఆర్‌ఎస్ మారిందన్నారు. నగరానికి కూతవేటు దూరంలో ఉన్న ఇబ్రహీంపట్నం గతంలో కరువు ప్రాంతంగా పిలిచే వారని పేర్కొన్నారు. నేడు అన్ని రంగాల్లో ముందుకు పోతుందన్నారు. ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన పరిశ్రమలు ఇక్కడకు వచ్చాయన్నారు. పల్లె ప్రకృతి వనాలు, రోడ్లకు ఇరువైపులా చెట్లు నాటడంతో పచ్చదనంతో పల్లెలు కళకళలాడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేశ్, మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్ రెడ్డి, దండెం రాంరెడ్డి, ఎంపీపీ నర్మద, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, పీఏసీఎస్ చైర్మన్ పుల్లారెడ్డి, మాజీ చైర్మన్ సికిందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయ్యండి..

ఇబ్రహీంపట్నం: అభివృద్ధి పనులను చూసి ఓటేయాలని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కోడలు మంచిరెడ్డి మౌనికా ప్రశాంత్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం ఇబ్రహీంపట్నంలోని పలువార్డుల్లో మామ కిషన్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందన్నారు. తన మామ కిషన్‌రెడ్డి నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో వన భోజనాలు

ఇబ్రహీంపట్నం: వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వన భోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ సమీపంలోని శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజల అనంతరం వన భోజనాలను ఏర్పాటు చేశారు. పిల్లలు, పెద్దలు ఎంతో ఉత్సాహంగా ఆటల్లో పాల్గొన్నారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి శివకుమార్, జిల్లా అధ్యక్షుడు పట్నంశెట్టి విశ్వనాథ్, కార్యదర్శి మాయిని ఆనందప్ప ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, ఎంపీపీ కృపేశ్, కౌన్సిలర్ నీలం శ్వేత, ఏఎంసీ డైరెక్టర్ కిరణప్ప తదితరులు హాజరయ్యారు.

కేసీఆరే రాష్ట్రానికి రక్ష



హుడాకాంప్లెక్స్: మార్నింగ్ వాకర్స్‌ను ఓటు అభ్యర్థిస్తున్న సబితారెడ్డి



దిల్‌సుఖ్‌నగర్: మంత్రి సబితారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు

- మంత్రి సబితా రెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనే రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని విద్యాశాఖ మంత్రి, బీఆర్‌ఎస్ మహేశ్వరం ఎమ్మెల్యే అభ్యర్థి సబితారెడ్డి పేర్కొన్నారు. ఆర్‌కేపురం డివిజన్‌లోని హరిపురి కాలనీకి చెందిన పలువురు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ ఆధ్వర్యంలో మంత్రి సబితారెడ్డి సమక్షంలో ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పదేళ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. నియోజకవర్గంలో నిరంతర అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి తనని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, బాబాగౌడ్, సాగర్, అనిల్, మహ్మద్ అజీమ్, హజారుద్దీన్, అబ్దుల్‌నాది, యూసుఫ్‌పాషా, చంద్రారెడ్డి, రవీందర్, ఆదిత్య, వంశీ, మహమ్మద్‌రఫీ పాల్గొన్నారు.

సబితమ్మ విజయాన్ని ఎవరూ ఆపలేరు

కందుకూరు: మహేశ్వరంలో సబితమ్మ విజయాన్ని ఎవరూ ఆపలేరని జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు జి.లక్ష్మీనర్సింహారెడ్డి తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని దెబ్బడగూడలో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్‌ఎస్‌కే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు రాజేందర్‌రెడ్డి, జంగయ్య, విఘ్నేశ్వర్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, దీక్షిత్‌రెడ్డి, నారాయణరెడ్డి, దేవేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. సార్లరావులపల్లి పరిధిలోని తండాల్లో బంజారా సేన రాష్ట్ర నాయకులు ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో సబితారెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కాస నర్సింహా, గోవర్ధన్‌నాయక్ నాయకులు శ్రీరామ్, బాలునాయక్, శ్రీనివాస్‌నాయక్, సామ్యనాయక్, మోహన్‌లాల్, గోపాల్‌నాయక్, రాజేష్ పాల్గొన్నారు.

మార్నింగ్ వాక్‌లో ప్రచారం

హుడాకాంప్లెక్స్: ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రతి ఒక్కరూ సేదతీరేలా పార్కుల వద్ద పలు సౌకర్యాలు కల్పిస్తున్నట్లు మహేశ్వరం బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో గొప్ప విజన్‌తో ముందుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని చెరువుల వద్ద ఓపెన్ జిమ్‌లు, చిన్నారులు ఆడుకోవటానికి క్రీడా పరికరాలు, పచ్చని బయళ్లతో పార్కులను అభివృద్ధి చేశామన్నారు. అదే విధంగా నియోజకవర్గంలో రూ.40 కోట్లతో అర్బన్ ఫారెస్ట్ పార్కులను అభివృద్ధి చేసి కాలుష్య రహిత గ్రీన్ మహేశ్వరం కోసం బాటలు వేశామన్నారు. ఆదివారం ఉదయం విక్టోరియా మెమోరియల్ గ్రౌండ్‌లో వాకర్స్‌తో కలిసి మార్నింగ్ వాక్‌లో పాల్గొని ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మహేందర్ యాదవ్, అంకిరెడ్డి, బాలకిషన్, దయాకర్‌రెడ్డి, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మరోసారి ఆదరించండి

తుక్కుగూడ: మరోసారి ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించాలని మంత్రి పి.సబితారెడ్డి కోరారు. ఆదివారం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని దేవేందర్‌నగర్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు లక్ష్మయ్య యాదవ్, నాయకులు జైపాల్‌రెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



కందుకూరు: ప్రచారం చేస్తున్న నేతలు

సబితారెడ్డి పర్యటన

కందుకూరు: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సోమవారం మంత్రి సబితారెడ్డి ప్రచారం చేయనున్నట్లు జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సరస్వతిగూడ, అగర్‌మియాగూడ, లేమూరు, తిమ్మాపూర్, బేగంపేట, రాచులూరు, బైరాగిగూడ, కొత్తూర్ గ్రామాల్లో పర్యటించనున్నారన్నారు.

మంత్రికి మద్దతుగా

కందుకూరు: మండల పరిధిలోని గుమ్మడవెల్లి తండాకు చెందిన హైదరాబాద్ మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ కిషన్‌రాజ్‌చౌహాన్ దంపతులు ఆదివారం మంత్రి సబితారెడ్డిని కలిసి మద్దతు తెలిపారు. బీఆర్‌ఎస్ గెలుపునకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

అవినీతి పార్టీలను బహిష్కరించాలి



మహేశ్వరం: శ్రీరాములు యాదవ్ సమక్షంలో బీజేపీలో చేరిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు

- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్
- పార్టీలోకి పలువురి చేరిక



కందుకూరులో ప్రచారం చేస్తున్న గోవా ఎమ్మెల్యే

మహేశ్వరం: అవినీతి పార్టీలైన బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లకు తగిన గుణపాఠం చెప్పాలని మహేశ్వరం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కల్వకోల్ గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ కార్యకర్తలు అందెల సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేశ్వరంలో కాషాయ జెండా ఎగురుతుందన్నారు. బీజేపీతోనే సుస్థిర, సుపరిపాలన సాధ్యమన్నారు. బీసీ బిడ్డను గెలిపించి అసెంబ్లీకి పంపించాలన్నారు. మన్సాన్‌పల్లి, మంఖాల్, సర్దార్‌నగర్ గ్రామాల్లో నిర్మాణం చేసిన డబుల్ బెడ్ రూమ్‌లను స్థానికులకు ఇవ్వకుండా పాతబస్తీకి చెందిన ఎంఐఎం కార్యకర్తలకు పంపిణీ చేశారన్నారు. 75 గజాల ఇంటి స్థలాలను స్థానిక బీఆర్‌ఎస్ కార్యకర్తలకు ఇచ్చారన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఇస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం వాడుకుంటుదన్నారు. కమలం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర బీసీ మోర్చా నాయకులు కాసాని వెంకటేష్ గౌడ్ పలువురు పాల్గొన్నారు.

అందెలను గెలిపించండి

కందుకూరు: బీజేపీకే ఓటు వేసి అందెల శ్రీరాములుయాదవ్‌ను గెలిపించాలని గోవా ఎమ్మెల్యే కేదార్‌నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం బీజేపీ మండల అధ్యక్షుడు అనేగాని అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బీజేపీకి పట్టం కట్టాలన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రిని చేస్తారన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్‌ముదిరాజ్, ఎంపీపీ జ్యోతి సర్పంచులు మల్లారెడ్డి, వసంత, ప్రభాకర్ ఎంపీటీసీలు ఎల్లారెడ్డి, మల్లేష్, బాల్‌రాజ్ నాయకులు లతాబాబురావు, ఉప సర్పంచులు వెంకట్‌చారి, బాల్‌రాజ్ నాయకులు సత్తయ్య, అంజిరెడ్డి, మహేందర్, దిలీప్‌గౌడ్, లింగంయాదవ్, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్థానికుడికే అవకాశం ఇవ్వండి

బడంగ్‌పేట్: మహేశ్వరం బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్‌ను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొలన్ శంకర్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్, రఘుహోంశి కాలనీ, మహంకాళి బస్తీలలో ఆదివారం తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. స్థానికుడైన బీజేపీ అభ్యర్థి అందెలకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం బీజేపీ అనుకూల పవనాలు బలంగా వీస్తున్నాయని, కమలం జెండా ఎగరడం ఖాయమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పథకాలతో పాటు గెలిచిన వెంటనే నియోజకవర్గానికి చేసే అభివృద్ధిని వివరిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు.

కమలం ప్రచార పర్వం

పహాడీషరీఫ్: మహేశ్వరం నియోజకర్గం బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ జల్‌పల్లి మున్సిపాలిటీతో పాటు మామిడిపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. రోడ్ షోగా వచ్చిన ఆయనకు మామిడిపల్లి గ్రామంలో అస్మా బేగం మెహరుమా కప్పి స్వాగతం పలికారు. పెరమోని నరేష్ యాదవ్, నయీం, జల్‌పల్లి కౌన్సిలర్లు బుడుమాల యాదగిరి, యెనగండ్ల శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలోకి చేరికలు..

కందుకూరు: మండల పరిధిలోని పెద్దమ్మతండాకు చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు బీజేపీలో చేరారు. బీజేపీ నాయకుడు మోహన్‌నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం అందెల శ్రీరాములుయాదవ్ సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో లక్ష్మణ్‌నాయక్, నాగేష్‌నాయక్, మధునాయక్, శ్రీనునాయక్, కిషోర్‌నాయక్, అశోక్‌నాయక్, తరుణ్‌నాయక్, రమేష్‌నాయక్ ఉన్నారు.